
వేడుకల్లో తెలంగాణ డెంటిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మెట్టు శ్రీకాంత్ తదితరులు


పురానాపూల్‌లో.. డీసీపీ సాయిచైతన్య, అదనపు డీసీపీ షేక్ జహంగీర్, బీజేపీ నాయకులు ఉమామహేంద్ర


గుడిమల్కాపూర్‌లో.. బీజేపీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి మాధవీలత


పటేల్‌నగర్‌లో.. మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర తదితరులు

కల్యాణ వైభోగమే..

- భక్తిశ్రద్ధలతో శ్రీరామ నవమి వేడుకలు
- ఉత్సాహంగా సాగిన శోభాయాత్ర
- పోలీసుల భారీ బందోబస్తు

శ్రీరామ నవమి వేడుకలను చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ సీతారాముల కల్యాణమహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు చేశారు. సాయంత్రం నిర్వహించిన శోభాయాత్ర సందడిగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


శోభాయాత్రలో బీజేపీ నాయకుడు అమర్‌సింగ్ తదితరులు


నాంపల్లి రామాలయంలో..


వేడుకల్లో ముత్యాల శేఖర్‌బాబు, మామిడాకుల కృష్ణ దంపతులు


గోల్కొండ రిసాల బజార్ లో..


మీరాలంమండిలో..గాజుల ప్రశాంత్ దంపతులు


వేడుకల్లో గడ్డం శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్


గుడిమల్కాపూర్ సాయిబాబా త్రయంబకేశ్వర ఆలయంలో ..


వేడుకల్లో గన్‌ఫౌండ్రీ కార్పొరేటర్ సురేఖ, భీశ్వ ఓంప్రకాష్


షంషీర్‌గంజ్‌లో..


పూల్‌బాగ్‌లో కాశమోనీ శ్యాంరావు ముదిరాజ్, బాశెట్టి లెనిన్ బాబు తదితరులు


బేగంబజార్‌లో..బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్


ఆగాపురాలో.. మెట్టు సాయికుమార్


గోషామహల్‌లో.. మాజీ కార్పొరేటర్ మమతా గుప్తా, సంతోష్‌గుప్తా


కట్టెలమండి బీజేపీ కార్యాలయంలో.. గోపాల్‌జీ, ప్రకాష్‌రెడ్డి, ఉమాశంకర్ తదితరులు


రజక్‌పురాలో..ఆల పురుషోత్తమ్‌రావు


దూద్‌బౌలిలో.. పులిపాటి రాజేశ్‌కుమార్, ఆనంద్‌గుప్తా


స్వాగతం పలుకుతున్న మహ్మద్ ముజీబ్ ఉల్లా షరీఫ్, తిరుపతి శ్రీనివాస్‌రావు


భవానీశంకర ఆలయంలో.. మధుసూదన్, శాలిమార్ కృష్ణ తదితరులు


గాయత్రీనగర్‌లో బీజేపీ నాయకుడు వంశీ తదితరులు


జియాగూడ మహంకాళి మందిరంలో.. అంజనేయులు ముదిరాజ్


తలంబ్రాల వేడుకల్లో రాహుల్‌దాస్ బాబా


వేడుకల్లో రోహిన్‌రెడ్డితో వెంకటకృష్ణ, చంటిబాబు, రఘుపాల్ రెడ్డి


ఉప్పుగూడలో పూజలు చేస్తున్న నాగరాజు తదితరులు


రక్షాపురం శివాలయంలో..


2బీ హెచ్‌కేలో.. కాశిబుగ్గ బాబన్న, చంద్రశేఖర్


సుల్తాన్‌షాహీ కవేలికమాన్‌లో..


హనుమాన్‌నగర్ మంగళ్‌ముఖి హనుమాన్ ఆలయంలో..


ఆసిఫ్‌నగర్ దాయిబాగ్‌లో..


కేఎస్ నగర్‌లో.. వెంకటేష్, నరహరిచారి, శివ తదితరులు

అట్టహాసంగా శోభాయాత్ర



అబిడ్స్/జియాగూడ: శ్రీరామ నవమి శోభాయాత్ర అట్టహాసంగా కొనసాగింది. సీతారామ్ బాగ్ ఆలయం నుంచి భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ముందుగా సీతారాముల కల్యాణ వేడుకలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. ఉత్తర భారత దేశ ఆధ్యాత్మిక గురువు శ్రీ చైతన్య ఆనంద మహారాజ్ శోభాయాత్రను ప్రారంభించారు. శోభాయాత్ర భక్తుల నృత్యాలతో బోయిగూడ కమాన్ మీదుగా ధూల్‌పేట్ ప్రధాన రహదారి నుంచి తరలి వెళ్లింది. ఈ శోభాయాత్ర తర్వాత ధూల్‌పేట్ గంగాబౌలి, ఆకాష్‌పురి హనుమాన్ ఆలయం నుంచి వేలాది మంది భక్తుల మధ్య బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర ప్రారంభమైంది. ఈ రెండు శోభాయాత్రలతో పాటు మంగళ్‌హాట్ మార్గా నుంచి ఆనంద్‌సింగ్ ఆధ్వర్యంలో శ్రీరామ పాల్కీ శోభాయాత్ర చేపట్టారు. ఈ మూడు శోభాయాత్రలు కలిసి కిలోమీటర్ల పొడవున రామభక్తులతో శోభాయాత్ర కొనసాగింది. పురానాపూల్ చౌరస్తా, చుడిబజార్, బేగంబజార్ ప్రధాన రోడ్లు, సిద్దిఅంబర్‌బజార్, మహారాజ్ గంజ్, గౌలిగూడ, కోఠి ఆంధ్రాబ్యాంక్ మీదుగా హనుమాన్‌టేక్డీ వరకు లక్షలాది మంది రామభక్తులతో శోభాయాత్ర కొనసాగింది.

కిక్కిరిసిన రోడ్లు..

పురానాపూల్ చౌరస్తాలో బీజేపీ నేత నితిన్ నంద్‌కర్ రాజాసింగ్‌కు గదను బహూకరించి పూలవర్షం కురిపించారు. పురానాపూల్ నుంచి ధూల్‌పేట్, బేగంబజార్ వరకు దాదాపు 5 కిలోమీటర్ల పొడవు రామ భక్తులతో రోడ్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు శ్రీరాముడి భక్తి గీతాలకు, ఎమ్మెల్యే రాజాసింగ్ పాడిన పాటలకు నృత్యాలు చేస్తూ అందరిని అలరించారు.

భారీ బందోబస్తు..

శోభాయాత్ర బందోబస్తును నగర పోలీస్ జాయింట్ కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ పర్యవేక్షించారు. శోభాయాత్ర ప్రారంభమైన సీతారామ్‌బాగ్ ఆలయం నుంచి సౌత్, వెస్ట్ జోన్ డీసీపీ ఉదయ్‌కుమార్ రెడ్డితో కలిసి శోభాయాత్రలో కిలోమీటర్ల పొడవు నడుచుకుంటూ వెళ్తూ బందోబస్తు పర్యవేక్షించారు. జాయింట్ కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్ మాట్లాడుతూ..శోభాయాత్ర శాంతియుతంగా, ప్రశాంతంగా విజయవంతంగా కొనసాగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా అయోధ్య రామ్‌లల్లా..


శోభాయాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్

శోభాయాత్ర ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా అయోధ్య రామ్‌లల్లా విగ్రహం నిలిచింది. ఈ శోభాయాత్రలో 21 అడుగుల శ్రీరాముడి విగ్రహం, ఛత్రపతి శివాజీ విగ్రహం, శ్యామ్‌బాబా విగ్రహం, సీతారాముడు, లక్ష్మణ, ఆంజనేయుడి విగ్రహాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

500 ఏళ్ల కల నెరవేరింది...

సుల్తాన్‌బజార్: 500 ఏళ్ల కల అయోధ్య రామ మందిర నిర్మాణంతో నెరవేరిందని చైతన్య ఆనందస్వామి అన్నారు. శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ శోభాయాత్ర కనుల పండువగా సాగింది. మంగళ్‌హాట్ నుంచి కోఠి ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా వరకు బహిరంగ సభతో ముగిసింది. స్వామి చైతన్య ఆనంద మహారాజ్ మాట్లాడుతూ..భారతదేశ ప్రజలు దేశం కోసం తమ ప్రాణాలను సైతం సమర్పించేందుకు ముందుంటారన్నారు.







రేపు అంబాజీకి తెలుగు వర్సిటీ విశిష్ట పురస్కారం ప్రదానం



నాంపల్లి: ప్రఖ్యాత చిత్రకారులు సీవీ అంబాజీకి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశిష్ట పురస్కారం–2022 లభించింది. వర్సిటీ 38వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈనెల 19న ఉదయం 11 గంటలకు బాచుపల్లిలో ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్‌రావు చేతుల మీదుగా అందుకుంటారు. ప్రముఖ సాహితీవేత్త కొలకలూరి ఇనాక్, కవి డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ పురస్కార ప్రదానోత్సవ సభలో పాల్గొంటారు. పబ్లిక్ ఆర్ట్స్, మురల్స్, స్కెచ్ వర్క్, పెయింటింగ్స్‌లో దక్షిణ భారతదేశంలో ప్రత్యేక గుర్తింపు పొందిన అంబాజీ ఈ పురస్కారం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

భక్తిశ్రద్ధలతో భాగ్యలక్ష్మి అమ్మవారి పల్లకీ సేవ



చార్మినార్: వసంత నవమి ఉత్సవాల్లో భాగంగా చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. సాయంత్రం అమ్మవారి పల్లకీ సేవ నిర్వహించారు. భాగ్యలక్ష్మి ఆలయం నుంచి బయలు దేరిన ఈ పల్లకీ సేవ చార్‌కమాన్, గుల్జార్‌హౌజ్, హైకోర్టు, మదీనా సర్కిల్, పత్తర్‌గట్టి, గుల్జార హౌజ్, కాలికమాన్, ఆగ్రాకాలనీ, చౌక్ మైదాన్ ఖాన్ ద్వారా తిరిగి ఆలయం వరకు కొనసాగింది.

దశాబ్దాలుగా ఆధ్యాత్మిక సేవ అభినందనీయం

ముత్యాల శేఖర్‌ను అభినందిస్తున్న మాధవీలత

లంగర్‌హౌస్: దశాబ్దాలుగా ఆధ్యాత్మిక సేవ చేయడం అభినందనీయం, అదృష్టం కూడా అని హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవీలత అన్నారు. దశాబ్దాలుగా సాయిటిక్ పెయింట్స్ అధినేత దివంగత ముత్యాల కృష్ణ కుటుంబం చేస్తున్న సేవలు తెలుసుకొని ఆమె వారి కుటుంబీకులు ముత్యాల లీలావతి, శేఖర్‌బాబు, సుమలతను కలిసి అభినందించారు. ఆమె మాట్లాడుతూ.. రాములోరి సేవతో పాటు వివిధ రకాలుగా ఆధ్యాత్మిక సేవలను చేసే అదృష్టం అందరికీ రాదు అన్నారు.

యువతి మెడలోని చైన్ స్నాచింగ్

సంతోష్‌నగర్: నడుచుకుంటూ వెళుతున్న ఓ యువతి మెడలో నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు బంగారు గొలుసును లాక్కెలిన ఘటన ఐ.ఎస్.సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..సైదాబాద్ వినయ్‌నగర్ కాలనీలోని శ్రీలక్ష్మీ హాస్టల్ ప్రాంతానికి చెందిన యువతి (20) బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతుంది. మంగళవారం రాత్రి పని నిమిత్తం బయటికి వెళ్లి తిరిగి హాస్టల్‌కు నడుచుకుంటూ వస్తుండగా..ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు యువతి మెడలోని 13 గ్రాముల బంగారు గొలుసును లాక్కుని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భారీ మెజార్టీతో గెలుస్తాం: ఎమ్మెల్యే కౌసర్

మజ్లిస్ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: హైదరాబాద్ లోక్‌సభ స్థానాన్ని ఈసారి కూడా భారీ మెజార్టీతో గెలుస్తామని ఆ పార్టీ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ అన్నారు. బుధవారం మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో ఆయన మజ్లిస్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలోని దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలకు అండగా ఉంటున్న ఏకైక పార్లమెంటు సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ ఒక్కడే అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు అసదుద్దీన్ టోలిచౌకీ, గోల్కొండ ప్రాంతాల్లో పాదయాత్ర చేయనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, నాయకులు హారూన్‌ఫరాన్, అలీముద్దీన్, సయ్యద్ రఫత్‌హుస్సేన్, సయ్యద్ జబ్బార్ తదితరులున్నారు.

ఆకట్టుకున్న భామా కలాపం

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నృత్య కిన్నెర ఆధ్వర్యంలో బుధవారం రవీంద్రభారతిలో నిర్వహించిన భామా కలాపం నృత్య రూపకం ఆహుతులను ఆకట్టుకుంది. నృత్య గురువు డాక్టర్ మద్దాలి ఉషా గాయత్రి శిష్యులు అశ్రిత షిండే, వాసవి చౌదరి, దేవల్ల అశ్రిత చక్కటి హావాభావాలతో సాగిన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆధా సిన్హా, భాషా సాంస్కృతిక శాఖడైరెక్టర్ మామిడి హరికృష్ణ, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళాకృష్ణ, నృత్య గురువులు పసుమర్తి చేషుబాబు, వెంకటేశ్వర శర్మ, నృత్య కిన్నెర కార్యదర్శి మద్దాలి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుగూడలో అక్బరుద్దీన్ ఒవైసీ తనయుడి ప్రచారం

ఉప్పుగూడలో ప్రచారం నిర్వహిస్తున్న నూరుద్దీన్ ఒవైసీ

చాంద్రాయణగుట్ట: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఎంఐఎం పార్టీ హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ గెలుపు కోసం చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తనయుడు నూరుద్దీన్ ఒవైసీ బుధవారం ఉప్పుగూడ డివిజన్‌లోప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని నరీక్‌పూల్ బాగ్, పూల్‌బాగ్, సాదత్‌నగర్ బస్తీలలో తిరుగుతూ గాలిపటం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయన వెంట ఉప్పుగూడ కార్పొరేటర్ ఫహద్ బిన్ అబ్దాద్, మాజీ కార్పొరేటర్ సమద్ బిన్ అబ్దాద్, మజ్లిస్ శ్రేణులున్నాయి.